# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



ఇల్లందు – భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లందు పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రబాకర్ రెడ్డి పాల్గొని పార్టీ దాని ఆవశ్యకత,పార్టీ ఎదుగుదల కోసం ప్రతి ఒక్కరూ కష్ట పడిపని చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తోం దని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సంజీవరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాధవ్,రామయ్య,సుచిత్ర,సునీత శ్రీనివాస్,బోడపాటి శ్రీనివాస్, వంశీ, రవి, జనార్ధన్, దన్ను,తదితరులు పాల్గొన్నారు.

# రమణీయం.. రాములోరి కల్యాణం



ఇల్లందు ఎన్45న్యూస్:: పట్టణంలోని మూడవ వార్డు ఎన్జీవోఎస్ కాలనీలో వాయుసేన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాములోరి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. రామ నామ జపంతో భక్తులు పరవశించిపోతుండగా.. మంత్రోచ్చరణల మధ్య సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యువ నేత పింగళి నరేష్- అనూహ్య దంపతులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు .అన్నదానం కార్యక్రమానికి హాజరైన భక్తులకు అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.



